ఆలయానికి స్థలం కొనుగోలు చేస్తాం

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పెద్దమ్మ ఆలయం గురించి చింతల రామచంద్రారెడ్డి, లంకాల దీపక్‌రెడ్డికి వివరిస్తున్న బస్తీవాసులు

బంజారాహిల్స్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని తామే కొనుగోలు చేసి నిర్మాణం చేపడతామని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12 ఎమ్మెల్యే కాలనీలో ఇటీవల కూల్చిన పెద్దమ్మ ఆలయాన్ని సోమవారం ఆయన బీజేపీ సెంట్రల్ జోన్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఆలయం లోపలికి వెళ్లి పూజలు చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం చింతల మాట్లాడుతూ పురాతన ఆలయాన్ని నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నేమీ ఫౌండేషన్ ద్వారా ఆలయ నిర్మాణం చేపడతామని ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేచినేని శ్రీనివాస్, బోజిరెడ్డి, గందె అరుణ్‌కుమార్, దండుగల శేఖర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు వినతిపత్రం ఇస్తున్న బస్తీవాసులు

ఆలయాన్ని నిర్మించడమే లక్ష్యం : జనసేన

పెద్దమ్మ ఆలయాన్ని తిరిగి నిర్మించడమే లక్ష్యమని జనసేన ప్రకటించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ఇన్‌చార్జి సాగర్, మహిళా అధ్యక్షురాలు కావ్య, నగర అధ్యక్షుడు రాజలింగం ఆలయాన్ని సందర్శించారు. అనంతరం శంకర్‌గౌడ్ మాట్లాడుతూ ఆలయాన్ని నిర్మించేందుకు, న్యాయపరమైన పోరాటం చేసేందుకు తాము వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు.

అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు : దానం

అధికారుల అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయం కూల్చివేతపై స్థానికులు సోమవారం ఎమ్మెల్యేను కలిశారు. ఆలయాన్ని తిరిగి నిర్మించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ స్థానిక భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించవద్దని అధికారులకు సూచించారు. ఆలయ స్థలం కేటాయింపును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన నిర్ణయం తీసుకునేలా చూస్తామన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని తాను, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు స్పష్టం చేశారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ చేపట్టండి

బంజారాహిల్స్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఏపీలో అనుమానాస్పదంగా మృతిచెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసులో పూర్తి స్థాయి విచారణ జరపాలని తెలంగాణ క్రైస్తవ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని ఎంసీహెచ్ఆర్‌డీలో సోమవారం మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యంను కలిసి వినతి పత్రం ఇచ్చారు. సంఘటన ఏపీలో జరిగినప్పటికీ ప్రవీణ్ తెలంగాణలోనే కిడ్నాప్ అయినట్టు తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో క్రైస్తవ సంఘాల నాయకులు జెరూసలేం మత్తయ్య, రిటైర్డ్ సీఐ సాల్మన్ రాజు, రెవరెండ్ ప్రభుదాస్, రెవ. కేఎస్ ప్రకాష్, రెవ. డానియల్‌రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ సుధీర్ చాట్ల, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోశాధికారి ఎన్నిక



అలెగ్జాండర్‌ను సత్కరిస్తున్న స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ నేతలు

బంజారాహిల్స్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోశాధికారిగా టీవీ అలెగ్జాండర్(అలెక్స్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలెగ్జాండర్ తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్ అండ్ స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్‌లో ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ మేరకు సోమవారం ఫెడరేషన్ కార్యాలయంలో ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. అనంతరం ఇందిరానగర్‌లోని స్టంట్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టంట్ డైరెక్టర్స్, స్టంట్ ఆర్టిస్టులు అలెగ్జాండర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ సినీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్టంట్ యూనియన్ అధ్యక్షుడు పి.ఎస్.బాజి, ట్రెజరర్ రమేష్ రాజా, సలహాదారు నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జెల్లా మధుసూదన్, జి.మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఎం.అశోక్ యాదవ్ పాల్గొన్నారు.



ఎల్లమ్మ ఆలయానికి వస్తున్న శేషుకుమారి

బల్కంపేట ఎల్లమ్మకు బోనాలు

అమీర్‌పేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): శ్రావణ సోమవారం పురస్కరించుకుని అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులతో కలిసి బల్కంపేట రేణుక ఎల్లమ్మకు బోనాలు సమర్పించారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ యేడు కూడా సుందర్ నగర్‌లోని తన నివాసం నుంచి డప్పు చప్పుళ్లతో బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకున్నారు. నల్లపోచమ్మ ఆలయం వద్ద బోనాలు సమర్పించిన శేషుకుమారి గర్భగుడిలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషవస్త్రం బహూకరించి ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో హన్మంతరావు, అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, లక్ష్మి, శ్రీలక్ష్మి, రాణికౌర్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో..



తొట్టెల ఊరేగింపులో కళాకారులు, నిర్వాహకులు

ఎర్రగడ్డ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ ప్రాంతంలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో సోమవారం శ్రావణమాస బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, తొట్టెల ఊరేగింపులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గంటా మల్లేష్ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, గంగపుత్ర సంఘం నాయకుడు శీలం రాజకుమార్ గంగపుత్రను సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్కెస్ట్రా బృందంచే భక్తి పాటలు, మహిళలతో కోలాటాలు, డప్పు వాయిద్యాలు, ఒగ్గు, డప్పులతో అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు జి.రఘు, గంట శ్రీనివాస్, ఎం.రాజేష్ సాహూ, ఎల్. వెంకటేష్, దయానంద్, శ్రీశైలం, నర్సింగరావు, స్వామిదాస్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకారంలో బల్కంపేట ఎల్లమ్మ



పట్టుచీరలో అలంకృతురాలైన ఎల్లమ్మ మూల విరాట్

అమీర్‌పేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): శ్రావణ సోమవారం పురస్కరించుకుని బల్కంపేట రేణుక ఎల్లమ్మ పోచమ్మ మూల విరాట్‌లను పట్టు చీరలతో అలంకరించారు. పట్టు చీరల అలంకరణలో అమ్మవారు దగదగ మెరిసిపోయారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి.

తక్కువ ధరకు ఫ్లాట్ ఇప్పిస్తానని మోసం

- నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్‌పై కేసు

బంజారాహిల్స్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యేకు కేటాయించిన స్థలాన్ని తక్కువ ధరకే ఇప్పిస్తానని నమ్మబలికి వైద్యుడిని మోసం చేసిన నిమ్స్ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీ భాస్కర్‌తో మరికొంత మందిపై కోర్టు ఆదేశాల మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... కాకినాడ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చేసిన డాక్టర్ శ్రీరాములు రాజమండ్రిలో ఆస్పత్రిని ప్రారంభించేందుకు ఆలోచన చేశారు. అదే సమయంలో నిమ్స్ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్‌తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలోనే లక్ష్మీభాస్కర్, వెంకటేశ్వర కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ మాజీ అధ్యక్షుడు సిద్దయ్యను పరిచయం చేశాడు. ఇద్దరు కలిసి సొసైటీలో మాజీ ఎమ్మెల్యే బుచ్చయ్య పేరుతో ఉన్న స్థలాన్ని తక్కువ ధరకు ఇప్పిస్తామంటూ నమ్మించారు. రూ. 5 కోట్ల విలువైన స్థలం రూ.2.5 కోట్ల నుంచి రూ. 2.7 కోట్లకు వస్తుందని చెప్పారు. ఇందుకోసం ముందుగా రూ.50 లక్షలు చెల్లించాలని సూచించగా జనవరి 2020లో రూ. 15 లక్షలు లక్ష్మీభాస్కర్ భార్య తండ్రి బాపూజీ రావు ఖాతాకు చెల్లించారు. మరో మూడు లక్షల రూపాయలను అదే ఏడాది జూలైలో సొసైటీ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్‌గా తీసి స్టాంప్ డ్యూటీ కోసం చెల్లించారు. ఇదిలా ఉండగా 2021 జూన్‌లో గోల్కొండ డివిజన్ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పేరుతో డాక్టర్ శ్రీరాములుకు స్థల వ్యవహారంలో విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ అయ్యాయి. ఈ విషయమై లక్ష్మీభాస్కర్‌ను సంప్రదించగా విచారణ అధికారిని తాము మేనేజ్ చేస్తామంటూ విచారణకు హాజరు కావలసిందిగా సూచించారు. తనకు అప్పటి ప్రభుత్వంలో ఉన్న కేటీఆర్, హరీష్‌రావుతోపాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించాడు. 2022 ఆగస్టులో రిజిస్ట్రేషన్ రద్దు అయింది. దీంతో డాక్టర్ శ్రీరాములు ఈ విషయంపై విచారించగా సిద్దయ్యతో పాటు మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఉన్న నర్సింగరావు తదితరులు అనధికారికసేల్ డీడను సొసైటీతో సంబంధం లేని వ్యక్తులకు చేసినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో శ్రీరాములు బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించగా వారు కేసు నమోదు చేసేందుకు నిరాకరించారు. దీంతో రాములు కోర్టులో పిటిషన్ వేశాడు. కోర్టు ఆదేశాల మేరకు లక్ష్మీబాస్కర్, సిద్దయ్య తదితరులపై బిఎన్ఎస్ 316(2), 316(5), 318(1), 318(3), 318(4), 336(1), 336(4), 338, 175(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బేగంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సోమాజిగూడ డివిజన్ ఎంఎస్ మక్తాలో సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ వనం సంగీతా యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అహ్మద్, కరీం, ఇంతియాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం : దేదీప్య

పంజాగుట్ట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య అన్నారు. సోమవారం రహ్మత్‌నగర్ స్ట్రీట్ నెంబర్.1లో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్యామ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు యాదవ్, అఫ్సర్, పూజారి బాలు, సమద్, సత్యనారాయణ, మహబూబ్, జీహెచ్ఎంసీ ఏఈ అవినాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : డా.నీలిమ

బేగంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సేవాభావంతో రాజకీయాల్లోకి వచ్చిన తానకు ప్రజల సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా. కోట నీలిమ అన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లోని స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్టు, బ్రాహ్మిణ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా. కోట నీలిమ పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారులకు శిక్షణ ముగింపు

హైటెక్ సిటీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని సాంస్కృతిక సారథి కార్యాలయంలో కళాకారుల శిక్షణ సోమవారం ముగిసింది. శిక్షణ పూర్తయిన వారికి సాంస్కృతిక సారథి అధ్యక్షురాలు డాక్టర్ జి.వి.వెన్నెల సర్టిఫికెట్ అందజేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

ఉచిత కుట్టు శిక్షణ

ఎర్రగడ్డ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఒంటరి మహిళలు, గృహహింస బాధితులు, వితంతువులకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి వారికి మిషన్లను అందజేయనున్నట్లు కానూరి ఆనంద కుమారి ట్రస్ట్ నిర్వాహకులు రాగిణి, అపర్ణ తెలిపారు. సోమవారం ఎర్రగడ్డలోని గోకుల్ థియేటర్ ప్రాంతంలో ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని పంజాబ్ నేషనల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ వందన ప్రారంభించారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజర్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

హయత్‌నగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): యువతి అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దఅంబర్‌పేట్ లక్ష్మారెడ్డిపాలెంలో నివాసం ఉండే పత్తెపురం మీనమ్మ కూతురు ఇరుగు మౌనిక (25)కు గత సంవత్సరం ఇరుగు రాజుతో వివాహం జరిగింది. భార్య భర్తల మధ్య గొడవ రావడంతో కొంత కాలంగా మౌనిక తల్లి వద్దనే ఉంటుంది. ఆదివారం ఉదయం మౌనిక బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లింది. రాత్రి అయినా ఇంటికి రాక పోవడం తో తల్లి మీనమ్మ ఫోన్‌చేస్తే స్విచ్చాఫ్ అని వచ్చింది. దీంతో తెలిసిన వారి వద్ద విచారించినా ఫలితం లేకపోవడంతో సోమవారం సాయంత్రం మీనమ్మ తన కూతురు కనిపించడం లేదని హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్ సిటీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం అమీర్‌పేట్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(పీహెచ్‌సీ) ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్.. సీహెచ్‌సీలో ఎమర్జెన్సీ క్యాజువాలిటీ, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్‌లను పరిశీలించారు. అలాగే పోస్ట్ ఆపరేషన్ వార్డును సందర్శించి బాలింతలు, బిడ్డలకు అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలని, రోగులకు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో చిన్న,చిన్న మరమ్మతులుంటే సత్వరమే చేపట్టాలని ఆదేశించారు. డెంగీ కేసులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆస్పత్రికి వచ్చిన రోగులకు వెంటనే టెస్టులు చేపట్టి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం అక్కడి నుంచి పీహెచ్‌సీకి వెళ్లి వైద్య సేవలపై ఆరా తీశారు. మురికివాడల్లో ఫీవర్ సర్వేలు చేపట్టాలని సూచించారు. కాగా, ఖైరతాబాద్‌లోని జవహర్‌నగర్ నుంచి ప్రమాదకర స్థితిలో సీహెచ్‌సీకి వచ్చిన గర్భిణికి అత్యవసర సేవలందించి తల్లి బిడ్డను రక్షించిన వైద్య బృందాన్ని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో డీసీహెచ్ డాక్టర్ సూర్యశ్రీ, డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, సూపరింటెండెంట్ ఎంకే రౌఫ్, ఆర్ఎంఓ వినాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న, తహసీల్దార్ పద్మ సుందరి, వైద్యులు పాల్గొన్నారు.

అమీర్‌పేట ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



జ్యోతితో డాక్టర్లు, సిబ్బంది

అమీర్‌పేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఖైరతాబాద్ జవహర్ నగర్‌కు చెందిన షణ్ముక భార్య జ్యోతి(23) పురిటినొప్పులు, తీవ్రమైన కడుపునొప్పి, అమ్నియోటిక్ ద్రవం(ఉమ్మనీరు) పోవడం వంటి కారణాలతో సోమవారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు అమీర్‌పేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. వైద్యులు తక్షణమే ఆపరేషన్ థియేటర్‌కు తరలించారు. శస్త్ర చికిత్స చేసి తల్లి, శిశువును కాపాడారు. ఆపరేషన్‌లో ప్రసూతి వైద్యులు డాక్టర్ సబిత, డాక్టర్ నిలోహిత, డాక్టర్ రామప్రియ, డాక్టర్ నాగవీణ, అనస్థీషియా వైద్యులు లత, ఐశ్వర్య, రమ్య, శిశు వైద్యులు నాగరాజు, మహేష్, హెడ్ నర్సు సుమిత్ర, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది మాధవి, రాజేష్ పాల్గొన్నారు. తల్లి, శిశువు ప్రాణాలను రక్షించడంలో వైద్యులు, సిబ్బంది చూపిన సమయోచిత స్పందన, నైపుణ్యం, అంకితభావానికి నిదర్శనమని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రౌఫ్, ఆర్ఎంఓ డాక్టర్ వినాయకరావు పేర్కొన్నారు.

రహదారులపై గుంతలను పూడ్చాలి

బోరబండ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ ప్రధాన రహదారితో పాటు బస్తీల్లోని రహదారులకు గుంతలు పడి ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని డివిజన్ కాంగ్రెస్ నాయకులు జీహెచ్ఎంసీ సర్కిల్-19 ఉప కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. ఎన్ఎస్‌బీ నగర్ నుంచి టి.అంజయ్యనగర్ వరకు రహదారులు దెబ్బతిన్నాయని, వెంటనే మరమ్మతు చేయించాలని కోరారు. దీనిపై ఉపకమిషనర్ రజనీకాంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యార నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శీలం శివ, కాంగ్రెస్ నాయకులు జి.అరుణ్‌గౌడ్, శ్రవణ్‌గౌడ్, సాంబన్న పాల్గొన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్ బస్తీలో వీధి దీపాలు వెలగడం లేదని బీఆర్ఎస్ నాయకుడు, బస్తీ ప్రధాన కార్యదర్శి పి.వినోద్‌కుమార్ గౌడ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వర్షాలకు పాడైన రహదారులకు మరమ్మతులు చేయించాలని, రహదారులపై చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఆలోచింపజేసిన హెపటైటిస్ వాక్



హెపటైటిస్ వాక్‌లో పాల్గొన్న సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్, వైద్యులు

ఖైరతాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ హెపటైటిస్ దినం సందర్భంగా లకిడీకాపూల్ గ్లెనిగల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో హెపటైటిస్ అవగాహన వాక్ జరిగింది. దీనిని సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్ ప్రారంభించారు. వైద్యులు, ఆస్పత్రి సిబ్బందితో కలిసి వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి లీడ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ అండ్ హెపటాలజిస్ట్ డాక్టర్ కావ్య దెందుకూరి మాట్లాడుతూ కాలేయ వ్యాధుల బారిన పడకుండా వాక్సినేషన్, ముందస్తు పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు డాక్టర్ తరుణ్ గట్టు, డాక్టర్ డి.మణికంఠేశ్వరరావు, డాక్టర్ గణేశ్, డాక్టర్ సమీర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పనిచేసే కార్యాలయంలోనే ఆత్మహత్య

అమీర్‌పేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పనిచేసే కార్యాలయంలో ఆఫీస్ బాయ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమీర్‌పేటలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్ అలీపూర్ దుఆర్‌కు చెందిన రజిబ్ ఒరాన్(27) బతుకు దెరువు కోసం నగరానికి వచ్చాడు. అమీర్‌పేట ఆదిత్య టవర్స్‌లోని సెగ్మెంట్ స్పేసెస్ కార్యాలయంలో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం ఆఫీస్ తలుపులు తెరవకపోవడంతో సెక్యూరిటీ గార్డు నాగేశ్వరరావు అనుమానించాడు. తలుపులు పగలగొట్టి చూడగా లోపల రూమ్‌లో రజిబ్ ఒరాన్ ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రజిబ్ మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేసుకుంటానని మోసం

యూసుఫ్‌గూడ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని శారీరకంగా వాడుకొని మోసం చేశాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ఓ యువతి 2020 లో బోరబండకు చెందిన సమీర్‌ను వివాహం చేసుకుంది. కొంత కాలం తర్వాత ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు రావడంతో 2022లో విడిపోయారు. సదరు యువతీ పనిచేస్తున్న కార్యాలయ ఉద్యోగి సయ్యద్ సాకీర్‌తో ప్రేమలో పడింది. సాకీర్ యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరకంగా వాడుకోవడంతో పాటు యువతి నుంచి డబ్బులు తీసుకున్నాడు. పెళ్లి చేసుకుందామని నిలదీయగా బెదిరిస్తున్నాడని సోమవారం యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

మద్యం మత్తులో హల్‌చల్

యూసుఫ్‌గూడ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో బండి నడపడమే కాకుండా రోడ్డుపై యువకుడు హల్‌చల్ సృష్టించాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన హరిహరన్ మధురానగర్‌లో ఉంటున్నాడు. ఆదివారం రాత్రి మైత్రివనం నుంచి ఎస్ఆర్ నగర్ వైపు తన ద్విచక్ర వాహనం (ఏపీ 39 సివి0435)పై వస్తూ ఎస్ఆర్ నగర్ మెట్రో స్టేషన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసుల కంట పడ్డాడు. పోలీసులు మద్యం నిర్ధారణ పరీక్ష చేస్తుండగా సెల్‌ఫోన్ నేలకు కొట్టి, కేకలు వేస్తూ హల్‌చల్ సృష్టించి పారి పోయేందుకు ప్రయత్నం చేశాడు. పోలీసులు అతడిని పట్టుకొని కేసు నమోదు చేశారు.

రెయిన్‌కోట్‌ల పంపిణీ

బేగంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీ నివాసితుల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు రెయిన్‌కోట్‌లు, సేఫ్టీ జాకెట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జయంత్, ఏఎంహెచ్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మల్లు ప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమంలో కాలనీవాసులు డి.రాజశేఖర్ చందు, శివారెడ్డి, సోము, వెంకట్, రాజు, అనంత్‌రెడ్డి, ఏవీకే విశ్వనాథ్‌రాజు, వి.సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరించాలి

● జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు శ్రీగణేష్ వినతి



జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌తో మాట్లాడుతున్న శ్రీగణేష్

సికింద్రాబాద్, జూలై 28(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు స్థానిక శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కర్ణన్‌ను కలిసిన ఆయన పలు అంశాలపై చర్చించారు. రసూల్‌పురా జోపిడి సంఘంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రహరీ నిర్మించాలని కోరారు. మోండా మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని శ్రీగణేష్ కోరారు. కాగా కర్ణన్ సానుకూలంగా స్పందించారని, ఆగస్టు 6న మోండా మార్కెట్ డివిజన్ పర్యటనకు వస్తానని హామీ ఇచ్చారని శ్రీగణేష్ మీడియా ప్రతినిధులకు వెల్లడించారు.

మార్కెట్‌లో సమస్యలు పరిష్కరించాలి

సికింద్రాబాద్, జూలై 28(ఆంధ్రజ్యోతి): బోయినపల్లి వ్యవసాయ మార్కెట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ కోరారు. ఇటీవల మార్కెట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కోదండరెడ్డిని సోమవారం శ్రీగణేష్ కలిశారు. మార్కెట్‌లో రైతులకు మౌలిక సదుపాయాలు, తదితర అంశాలపై కోదండరెడ్డితో చర్చించారు. బోయినపల్లి మార్కెట్‌ను ఆదర్శవంత మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.



సీతాఫల్‌మండిలో జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీకాంత్, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ

ఆరోగ్య సేవలపై చర్చ

బౌద్ధనగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి కుట్టివెల్లోడి ఆస్పత్రిలో సోమవారం జన ఆరోగ్యసమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీకాంత్, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. బస్తీ దవాఖాన పనితీరు, రోగుల హాజరు, గర్భిణీ, బాలింత, రోజువారి సేవలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఆశావర్కర్లు తమ పని అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి తెలియజేశారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారించే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రత్యూష(సీతాఫల్‌మండి), డాక్టర్ ఎలిజబెత్(మహ్మద్‌గూడ), ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న పునీత్ కుమార్, ఎల్ఐసీ జోనల్ మేనేజర్

రైల్వే రిక్రియేషన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు

చిలకలగూడ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే రిక్రియేషన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం భారతీయ జీవిత భీమా సంస్థ సికింద్రాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ జోనల్ వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సౌత్ సెంట్రల్ జోన్ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు మానసిక ఒత్తిడిని అధిగమించి ఉత్తమ సేవలు అందజేయడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. రెండు రోజులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.మధుసూధన్, మేనేజర్ పర్సనల్ శాంతిప్రియ, ఉమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ హెచ్.ఎస్.చంద్రశేఖర్, స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు సభ్యులు జె.సురేష్, శర్మ క్రీడాకారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : డా.నీలిమ

బేగంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సేవాభావంతో రాజకీయాల్లోకి వచ్చిన తానకు ప్రజల సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా. కోట నీలిమ అన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లోని స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్టు, బ్రాహ్మిణ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా. కోట నీలిమ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బేగంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సోమాజిగూడ డివిజన్ ఎంఎస్ మక్తాలో సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ వనం సంగీతా యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అహ్మద్, కరీం, ఇంతియాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఓ వ్యక్తి, ఒక మహిళ అదృశ్యం



పురుషోత్తం (ఫైల్)

బౌద్ధనగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రి నుంచి తన భర్త అదృశ్యమయ్యాడని భార్య నిజామాబాద్ కమిషనరేట్ పరిధి టౌన్-4 పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 26వ ఫిర్యాదు చేసింది. దీంతో అక్కడ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసి చిలకగూడ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ అరసపల్లి గ్రామానికి చెందిన పి.పురుషోత్తం(40) కూలీ. ఇతడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. మే 5న పురుషోత్తం కూలీ పనులు చేయటానికి సికింద్రాబాద్‌లో తన బంధువు ఇంటికి వచ్చాడు. రెండురోజుల క్రితం బంధువు ఫోన్‌చేసి పురుషోత్తం గ్రామానికి వెళుతున్నానని చెప్పి వెళ్లిపోయాడని, కాని పురుషోత్తం గాంధీ ఆస్పత్రిలో కనిపించినట్లు తనకు తెలిసినవారు చెప్పారని పురుషోత్తం భార్య భాగ్యకు ఫోన్ చేసి బంధువు తెలిపింది. దీంతో అతడి కోసం పలుచోట్ల గాలించిన ఫలితం లేకపోవటంతో భార్య భాగ్య తన భర్త కనిపించటం లేదని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో టౌన్-4 పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. చిలకలగూడ పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మతిస్థిమితం లేని మహిళ..



నాగస్ స్వరూప (ఫైల్)

మతిస్థిమితం లేని ఓ మహిళ ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బౌద్ధనగర్‌కు చెందిన నాగస్ స్వరూప(45)కు కొన్నిరోజులుగా మానసిక ఆరోగ్య సమస్యలున్నాయి. సోమవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో స్వరూప ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు ఆమె కోసం పలుచోట్ల గాలించినా ఫలితం లేదు. తన భార్య కనిపించటం లేదని భర్త ఎన్.ముత్యాలు సోమవారం సాయంత్రం వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



అడ్డగుట్ట బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి



వడ్డెరబస్తీలో జరిగిన బోనాల జాతరలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

ఘనంగా బోనాలు



ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు

అడ్డగుట్ట, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్టలోని లోహియానగర్‌లో ఆదివారం రాత్రి జరిగిన బోనాల జాతరకు మాజీ మేయర్ బండకార్తీకారెడ్డి చంద్రారెడ్డిల దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీరన్న, సంపత్, వెంకట్‌లు పాల్గొన్నారు.

వడ్డెరబస్తీలో

అడ్డగుట్ట వడ్డెరబస్తీలో రేణుకా ఎల్లమ్మ ఆలయ ధర్మకర్తలు వెంకటస్వామి, మోహన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన బోనాల జాతరకు వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, యువజన అధ్యక్షుడు వేముల భరత్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, రూపానీ లోకనాధం, పిట్ల గోపాల్, మొగిలి, శివరాత్రి ఐలమల్లు, మల్లేష్, మారయ్య, చంద్రశేఖర్, రమేష్, శేఖర్, గిరీష్, ఎల్లయ్య, యాదయ్య కొమ్మురాజుల శేఖర్, రూప మహేశ్వరి, గణేష్, ధనలక్ష్మి, పలువురు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..

బొల్లారం భూలక్ష్మమ్మ దేవాలయంలో రెండు రోజుల పాటు జరిగిన బోనాల వేడుకలు సోమవారం ముగిశాయి. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నర్సింహన్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీధర్ యాదవ్, వినోద్ తదితరులు ఉన్నారు.



దండుమారమ్మ బోనాల జాతర రంగం కార్యక్రమంలో భవిష్యవాణి వినిపిస్తున్న స్వర్ణలత

దండుమారమ్మ జాతరలో భవిష్యవాణి

సికింద్రాబాద్, జూలై 28(ఆంధ్రజ్యోతి): అందరినీ సల్లంగా చూస్తానని, నా ప్రజలందరినీ కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని బాలంరాయి దండుమారమ్మ బోనాల జాతర రంగం కార్యక్రమంలో సోమవారం ఆలయ ప్రాంగణంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఐదు వారాల పాటు తనకు పప్పు, బెల్లంతో సాక సమర్పించాలని చెప్పారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రవికాంత్, క్లర్క్ సైదులు, కంటోన్మెంట్ మాజీ సభ్యురాలు బి.అనితప్రభాకర్, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్, శ్రీనివాస్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫలహార బండ్ల ఊరేగింపు

దండు మారమ్మ బోనాల జాతరలో భాగంగా ఆది, సోమవారం రోజుల్లో ఫలహార బండ్ల ఊరేగింపు ఆకట్టుకుంది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తజన మండళ్లు, యువజన సంఘాల ఆధ్వర్యంలో బాలంరాయి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి తీసిన ఫలహార బండ్ల ఊరేగింపును తిలకించేందుకు భక్తులు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు బీ.ఏ.ప్రమోద్‌కుమార్, బీ.ఏ.ప్రవీణ్‌కుమార్‌లు నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు ఆకట్టుకుంది. బాలీవుడ్ నటులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు, కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, అంబర్‌పేట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ వెంకట్ సేవలు మరువలేనివి



ఫిష్ వెంకట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన క్యారెక్టర్ ఆర్టిస్టులు, కుటుంబ సభ్యులు

మారేడుపల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : తెలుగు చిత్రసీమలో నటుడిగా ఫిష్ వెంకట్ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారని, తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొంటూ పలువురు నటులు ఫిష్ వెంకట్ సంతాప సభ కార్యక్రమంలో నివాళులర్పించారు. సోమవారం మారేడుపల్లి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఫిష్ వెంకట్ సంతాప సభ కార్యక్రమానికి చలన చిత్ర నటీనటులు, అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు, ఆత్మీయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నటీనటులు ఫిష్ వెంకట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నటీనటులు అంతా కుటుంబంగా భావించేవారని ఆయనతో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు కారెక్టర్ ఆర్టిస్టులు, విలన్ పాత్రల నటీనటులు, జబర్దస్త్, గబ్బర్ సింగ్ సినిమా నటులు అభిమానులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయాలి

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌కు వినతి



జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు

ముషీరాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరం పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు సంగపాక వెంకట్, అభిషేక్ కెనడి మాట్లాడుతూ... ముషీరాబాద్‌లోని సాగర్‌లాల్ ఆసుపత్రి చౌరస్తా నుంచి దాయర మార్కెట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఇందిరానగర్ ఫస్ట్ వెంచర్‌లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను, భోలక్‌పూర్ స్టీల్‌షాపు నుంచి కుతుబ్‌షాహీ మోహల్లా వీధి వరకు రోడ్లు వేయాలని కోరారు. బాకారంలోని మల్లన్న దేవాలయం నుంచి భోలక్‌పూర్ స్టార్ హోటల్ వీధి వరకు స్పీడ్ బ్రేక్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరా పార్కులో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం దిమ్మె పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, పునఃర్నిర్మించాలని పేర్కొన్నారు. సిద్దిక్‌నగర్‌లో నాలా పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంజుమన్ స్కూల్ వీధిలో ఏపుగా పెరిగిన చెట్లకొమ్మల వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వాటిని తొలగించాలని కోరారు. ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను సత్వరం పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ సూచన మేరకు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌ను కలిశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్‌చాంద్, కరీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీఎస్ఎఫ్ నాయకులు

విద్య, ఉపాధిలో బహుజనులకు అన్యాయం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): విద్య, ఉపాధి రంగాలలో బహుజనులకు అన్యాయం జరుగుతూనే ఉందని బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శార్ధాని రాము ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల వద్ద బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శార్ధాని రాము, ఉపాధ్యక్షులుగా ప్రేమానంద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఐదేళ్లగా రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడం లేదన్నారు. కళాశాల యాజమాన్యాలు డబ్బులిస్తే తప్ప ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వాలు బహజన సమాజాన్ని మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో నేషనల్ కో-ఆర్డినేటర్ కరుణాకర్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ దాసరి రాజశేఖర్, చిలుముల అజయ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ సాప కుమార్ పాల్గొన్నారు.



ఓయూలో జైపాల్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

జైపాల్‌రెడ్డి జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి జీవితాన్ని నేటి యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, విద్యార్థి నేత వలిగొండ నరసింహ అన్నారు. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం ఓయూ విద్యార్థుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నరసింహ మాట్లాడుతూ జైపాల్ రెడ్డి దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని, విలువలతో కూడిన సైద్ధాంతిక రాజకీయాలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు నందు, అన్వర్, మహిపాల్, మహేశ్, విష్ణు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రమణకు ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్ట్, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు వెంగల్దాస్ వెంకటరమణకు పొలిటికల్ సైన్స్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. 'పొలిటికల్ ఎకానమీ ఆఫ్ గల్ఫ్ మైగ్రేషన్.. ఏ స్టడీ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై ప్రొఫెసర్ బ్రహ్మానందం గైడెన్స్‌లో ఆయన పరిశోధనను పూర్తి చేశారు. జగిత్యాల జిల్లా రాఘవపట్నం గ్రామానికి చెందిన రమణ.. గల్ఫ్ వలసల రాజకీయ, ఆర్థిక అంశాలను లోతుగా అధ్యయనం చేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాపై వలసల ప్రభావాన్ని విశ్లేషించారు. గల్ఫ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి ప్రభుత్వం చేపట్టాల్సిన పరిష్కార మార్గాలను తన థీసిస్‌లో వివరించారు. తన పరిశోధనకు మార్గదర్శనం చేసిన వర్సిటీ ప్రొఫెసర్లకు, సహకరించిన మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత కుట్టు శిక్షణ

ఎర్రగడ్డ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఒంటరి మహిళలు, గృహహింస బాధితులు, వితంతువులకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి వారికి మిషన్లను అందజేయనున్నట్లు కానూరి ఆనంద కుమారి ట్రస్ట్ నిర్వాహకులు రాగిణి, అపర్ణ తెలిపారు. సోమవారం ఎర్రగడ్డలోని గోకుల్ థియేటర్ ప్రాంతంలో ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని పంజాబ్ నేషనల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ వందన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తల్లి అకాల మరణం తర్వాత ఆమె జ్ఞాపకార్థం ఈ ట్రస్ట్‌ను ప్రారంభించామని తెలిపారు. సెట్విన్, కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్‌ల సహకారంతో ఈ ఉచిత తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో శిక్షణ పొందాలనుకునేవారు పదవ తరగతి చదివి ఉండాలని, మిగతా వివరాలకు 93936 67141లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజర్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మేనేజర్ వందన

రెయిన్‌కోట్‌ల పంపిణీ

బేగంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీ నివాసితుల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు రెయిన్‌కోట్‌లు, సేఫ్టీ జాకెట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జయంత్, ఏఎంహెచ్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మల్లు ప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమంలో కాలనీవాసులు డి.రాజశేఖర్ చందు, శివారెడ్డి, సోము, వెంకట్, రాజు, అనంత్‌రెడ్డి, ఏవీకే విశ్వనాథ్‌రాజు, వి.సుదర్శన్‌రావు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైం అధికారులు

సైబర్ క్రైం నేరాలపై విద్యార్థులకు అవగాహన

హైదరాబాద్ సిటీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కొత్త నంబర్ల నుంచి వచ్చిన లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లో తెరవకూడదని, డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని, డిజిటల్ అరెస్ట్ అని ఫోన్ చేస్తే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైం ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. సైబర్ క్రైం నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం పికెట్ కేంద్రీయ విద్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు జరుగుతున్న తీరుతెన్నుల గురించి, వారిని ఎదుర్కొనే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియా వేదికల్లో ఫొటోలు వీడియోలు, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా ఖాతాలకు సంబంధించి బలమైన పాస్‌వర్డ్‌లు పెట్టుకోవడం, తరచూ పాస్‌వర్డ్‌లు మార్చుకోవడం చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో నార్త్‌జోన్ సైబర్ క్రైం సెల్ కానిస్టేబుళ్లు నిశాంత్, సింధుజలు పాల్గొన్నారు.

బాక్సింగ్ విజేతలకు పతకాలు అందజేత

అడ్డగుట్ట, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : షేక్‌పేట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలో అడ్డగుట్టకు చెందిన ఆకాంక్ష, అభినవ్‌లు బంగారు పతకాలు సాధించారు. రెండురోజుల పాటు జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచి, పతకాలు సాధించడంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వారికి అభినందనలు తెలిపారు. పోటీలకు ప్రోత్సాహం అందించిన జాతీయ బాక్సింగ్ కోచ్ దుర్గాప్రసాద్, సత్యనారాయణలకు విజేతలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



శ్రీపార్థివ మహాలింగార్చన 51వ మహోత్సవాల్లో భాగంగా వ్రతం పీఠంపై 365 లింగాలు

నేటి నుంచి శ్రీపార్థివ మహాలింగార్చన మహోత్సవాలు

మారేడుపల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 29 నుంచి ఆగస్టు 31 వరకు 34 రోజుల పాటు శ్రీపార్థివ మహాలింగార్చన ఏక పంచ శత్ వర్ష(51వ వార్షిక) మహోత్సవాలు వెస్ట్ మారేడుపల్లిలో ఘనంగా నిర్వహించనున్నట్లు కాశీవాసుల నిర్మల రామనాథశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పుట్ట మట్టితో ఏ రోజుకు ఆ రోజు తయారు చేసిన 365 లింగాలను వ్రత పీఠంపై పెట్టి పూజలు నిర్వహిస్తామని వివరించారు. ఉదయం 10.30 నుంచి రాత్రి పది గంటల వరకు నిత్య తీర్థ ప్రసాద వితరణ, పూజ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



● సికింద్రాబాద్ మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్‌లోని గండి మైసమ్మ ఆలయంలో సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు బాబురావు ముదిరాజ్, అల్లాడి గౌరీశంకర్, నందికంటి రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- రెజిమెంటల్ బజార్, ఆంధ్రజ్యోతి



● పద్మారావునగర్ రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్వాహకులు హరి చారి, సాయిరాం చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారబండ్ల ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ తదితరులు.

- పద్మారావునగర్, ఆంధ్రజ్యోతి